క్లుప్తంగా

పాఠశాల అభివృద్ధిపై సమీక్ష

మాడుగుల రూరల్: ముకుందపురం ఎంపీపీ పాఠశాలలో పాఠశాల అభివృద్ధిపై మంగళ వారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. సర్పంచ్ కర్రి గణేశ్ మాట్లా డుతూ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాలుగా సదుపాయాలు కల్పించింద న్నారు. మధ్యాహ్న భోజన పథకం తదితర సదుపాయాలు గురించి సమీక్షించారు. ఉం పీటీసీ సభ్యురాలు దండి నాగరత్నం, పాఠ శాల కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, సచివా లయ ఏఎన్ఎం దేవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ రూరల్ అధ్యక్షుడిగా అర్జునరావు

మాడుగుల: కింతలి గాదిరాయి రూరల్ వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా మేడిశెట్టి అర్జునరావు ఎంపిక య్యారు. గ్రామంలో క్లబ్ కమిటీని ఎంపిక చేశారు. వైస్ ప్రెసిడెంట్‌గా కొట్యాడ గున్నయ్య శెట్టి, సెక్రటరీగా అనపరెడ్డి అప్పారావు, కోశా ధికారిగా పుట్టా కొండలరావు నియమితుల య్యారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ ప్రతిని ధులు ఉడా త్రినాథ్, పీఎస్ వరహాలు, శ్రీనాథు మధు, పుట్టా మోహనరావు, పుట్టా ప్రకాశ్, పచ్చిగోళ్ల శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నాతవరం: మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం నిర్వహించనున్నట్లు ఎం పీడీవో లోకుల యాదగిరీశ్వరరావు తెలిపారు. ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అధ్యక్షతన నిర్వ హించే సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు విధిగా హాజరు కావాలన్నారు.

వణికిస్తున్న చలి పులి

మాడుగుల రూరల్: చలి తీవ్రతకు మైదాన ప్రాంతాల ప్రజలు గజగజలాడుతున్నారు. గత నెల కంటే నాలుగు రోజుల నుంచి ఎక్కువగా చలిగాలులు వీస్తున్నాయి. దేశంలో ఇతర ప్రాం తాల నుంచి వచ్చిన శీతల గాలుల ప్రభావం వల్ల చలి తీవ్రత పెరిగిందని ప్రజలు చెబుతు న్నారు. చలిమంటలతో ప్రజలు ఉపశమనం పొందుతున్నారు. ఏజెన్సీలో చలి తీవ్రత ఎక్కు వగా ఉంటోంది. అందుకు భిన్నంగా మైదాన గ్రామాల్లో సాయంత్రం ఐదు గంటలకే చలిగా లులు వీస్తున్నాయి. మంచు తీవ్రంగా కురు స్తోంది. దీంతో రాత్రి ఉష్ణోగ్రతలు అత్యల్పంగా నమోదవుతున్నాయి.

ఫ్యామిలీ ఫిజీషియన్ పేదలకు వరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి ప్రసన్న

నాతవరం: గ్రామీణ ప్రజలకు ఫ్యామిలీ ఫిజీషి యన్ సేవలు వరమని వైద్యాధికారి ప్రసన్న తెలిపారు. స్థానిక గ్రామ సచివాలయం వద్ద మంగళవారం ఆమె రోగులను పరీక్షించి మం దులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధులు, దివ్యాంగులు ఇళ్లకు స్వయంగా వెళ్లి వైద్యం అందిస్తున్నామన్నారు. రోజూ ఒక సచివాలయం వద్ద అవగాహన కల్పి స్తున్నామన్నారు. వైద్యుల సూచనలు పాటిస్తే, ముందు జాగ్రత్తగా ఆరోగ్యాన్ని కాపాడుకోవ చ్చన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణం గా గ్రామాల్లో రోగులకు వైద్య సేవలు అందిస్తు న్నామన్నారు. వైద్య సిబ్బంది మౌనిక, వలం టీర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల వితరణ



దుస్తులు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ సూర్యనారాయణ, ఉపాధ్యాయుడు ప్రసాద్

కె.కోటపాడు: సంక్రాంతి పర్వదినం పురస్కరిం చుకుని పాచిలవానిపాలెం ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు వైస్ ఎంపీపీ రొంగలి సూర్య నారాయణ మంగళవారం దుస్తులను పంపిణీ చేశారు. ఇదే పాఠశాలలో ఐదేళ్లు పని చేసిన బదిలీ అయిన ఉపాధ్యాయుడు వంటాకు ప్రసాద్ సమకూర్చిన వీటిని 24 మంది విద్యా ర్థులకు అందించారు. హెచ్ఎం ఎస్.వీరాంజనే యులు, ఎల్.సత్యవతి పాల్గొన్నారు.

మారేపల్లి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



మారేపల్లిలో సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

- గడప గడపకు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి: గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా అర్హతే ప్రామాణికంగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి పాలన దేశానికే దిక్సూచిగా నిలిచిందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలి పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా మారేపల్లిలో మంగళవారం ఆయన ఇంటింటా పర్యటించారు. మూడున్నరేళ్లలో అందిం చిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన పలు సమస్యలను పరిష్క రించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన స్వగ్రామం తారువతో సమానంగా మారేపల్లి అభి వృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. మారేపల్లి నుంచి దేవరాపల్లికి రూ.1.51 కోట్లతో 2.6 కిలోమీ టర్ల మేర తారురోడ్డు నిర్మిస్తున్నామన్నారు. ఈ రోడ్డు ద్వారా దేవరాపల్లికి చేరుకునేందుకు సగం మేర దూరం తగ్గుతుందన్నారు. ప్రతీ ఇంటికి కుళాయి నిమిత్తం మారేపల్లికి రూ.49 లక్షలు మం జూరు చేశామని, బీసీ కాలనీలో 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి ట్యాంక్ త్వరలో నిర్మిస్తామన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల, అంగ న్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.17.50 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనాన్ని ప్రారంభించారు. ముందుగా పూజలు చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. స్థానిక నాయుడుబాబు కాలనీలో రూ.9.50 లక్ష లతో నిర్మించిన సామాజిక భవనాన్ని ప్రారంభిం చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి సత్యం, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, వైఎస్సార్‌సీపీ సీని యర్ నాయకుడు అవుగడ్డ రామ్మూర్తినాయుడు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూ రావు, సర్పంచ్ అవుగడ్డ కన్నతల్లి, ఎంపీటీసీ అవు గడ్డ రామదేవి, ఉప సర్పంచ్ రొంగలి కన్నంనా యుడు, వైస్ ఎంపీపీలు చింతల బుల్లిలక్ష్మి, ఉగ్రూ కుల గంగాభవానీ, కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ వరదపురెడ్డి సింహాచలంనా యుడు, రొంగలి నారాయణమ్మ, అవుగడ్డ కోటిపల్లి నాయుడు, అవుగడ్డ భరద్వాజ్, అవుగడ్డ సింహాచ లంనాయుడు, అవుగడ్డ అనురాధ, సర్పంచ్‌లు, ఎం పీటీసీలు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చి ప్రజల్లోకి వస్తున్నాం



లబ్ధిదారికి బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే గణేష్

- నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్

గొలుగొండ: గత ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చి గడప గడపకు కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి మమ్మల్ని పంపిం చారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం చీడిగుమ్మ లలో ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరాతీశారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సచివాలయం, వలంటీర్ల వ్యవస్థ ద్వారా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. 95 శాతం నవర త్నాలు పథకాలు ఇవ్వడం వల్లే ప్రజల్లోకి ధైర్యంగా వస్తున్నామన్నారు. ఆర్బీకే, సచివాలయం, మినీ ఆస్పత్రి మంజూరు చేశామన్నారు. ఈ క్రమంలో ఇళ్లు, సీసీరోడ్లు, డ్రైనేజీలు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరడంతో వెంటనే మంజూరు చేస్తామ న్నారు. ముందుగా స్థానిక అల్లూరి సీతారామరాజు, మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ జి. మణికుమారి, తహసీ ల్దార్ ఆనందరావు, ఎంపీడీవో డేవిడ్‌రాజు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యన్నారా యణ, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు లోచల సుజాత, పార్టీ యువజన విభాగం మండ లాధ్యక్షుడు రామకృష్ణనాయుడు, సర్పంచ్ కాపారపు చిన్నబ్బాయి, ఎంపీటీసీ లెక్కల అప్పలనాయుడు, పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ, రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు చీడిగుమ్మలలో..

చీడిగుమ్మలలో రెండో రోజు బుధవారం ఉదయం 9 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం నిర్వహించనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ తెలిపారు. నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ హాజరవుతారని, పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు విజ యవంతం చేయాలని కోరారు.

దళారులను ఆశ్రయించకుండా ధాన్యం కొనుగోలు



సిబ్బందికి ధాన్యం కొనగోలుపై అవగాహన కల్పిస్తున్న ఏవో

రోలుగుంట: ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా రైతు భరోసా కేంద్రాలు పనిచేస్తాయని ఏవో విజయలక్ష్మి తెలిపారు. తన కార్యాలయంలో మంగళవారం ఆమె వలంటీర్లు, గ్రామస్థాయి వ్యవసాయాధికారులు, రైతు ప్రతినిధులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, వినియోగంపై అవగాహన కల్పించారు. దళారులను ఆశ్రయించకుండా రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలులో ఏ దశలోనైనా రైతు నష్టపో కుండా పారదర్శకంగా మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులే గోనెసంచులు, హమాలీలను రవాణా ఏర్పాటు చేసుకుంటే, వాటి సొమ్ము నేరుగా వారి ఖాతాలో జమ చేస్తామన్నారు.

నిర్లక్ష్యానికి గడ్డకట్టిన 200 సిమెంటు బస్తాలు



గడ్డకట్టిన సిమెంటు బస్తాలు

రావికమతం: అధికారులు, పాలకుల నిర్లక్ష్యానికి తట్టబంద కమ్యూనిటీ హాల్‌లో 200 సిమెంటు బస్తాలు గడ్డకట్టి ఎందుకు పనికి రాకుండా పోయాయి. గ్రామంలో శ్మశాన వాటికకు వెళ్లే సీసీ రోడ్డు నిర్మాణానికిగానూ కొన్ని రోజుల కిందట ఈ బస్తాలు వచ్చాయి. వాటిని కమ్యూనిటీ హాల్‌లో వేసి వదిలేయడంతో వర్షానికి తడిసి గడ్డకట్టి పోయాయి. వచ్చే పోయేవారంతా చూసి పలు విమర్శలు గుప్పిస్తున్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు



హరిదాసు, సంప్రదాయ వేషధారణలో విద్యార్థులు

కె.కోటపాడు: స్థానిక పాఠశాలలో మంగళవారం ముం దస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యా ర్థుల బొమ్మల కొలువు, హరిదాసు, గంగిరెద్దుల వేష ధారణతోపాటు పల్లె వాతావరణం ఉట్టిపడేలా పాఠ శాల ప్రాంగణం సంక్రాంతి శోభను సంతరించుకుం ది. తాటాకుల ఇళ్లు, పిండివంటలతోపాటు భోగి పం డగ నిర్వహించారు. చిన్నారులు సాంస్కృతిక ప్రద ర్శన ఆకట్టుకుంది. చిన్నారులకు డాక్టర్ ఖాసిమ్, మాజీ సర్పంచ్ చల్లా శకుంతల, ఆర్ఐలు జానకి, తరంగిణి బహుమతులు ప్రదానం చేశారు.

పేకాట, కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు

- రూరల్ సీఐ రమణయ్య



నర్సీపట్నం: సంక్రాంతి పండగ సందర్భంగా కోడి పందేలు, పేకాట నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ పి.రమణయ్య హెచ్చరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలన్నారు. సర్కిల్ పరి ధిలోని నర్సీపట్నం, నాతవరం, గొలుగొండ, కె.డి. పేట, మాకవరపాలెం మండలాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై చర్యలు చేపట్టేందుకు ఎస్సైలకు ఆదే శాలు జారీ చేశామన్నారు. ఇటీవల మాకవరపాలెం పేకాట శిబిరంపై దాడులు నిర్వహించి రూ.1.50 లక్షలు రికవరీ చేశామన్నారు. ఎక్కడైనా ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడితే 9490619497కు సమాచారం అందించాలని సూచించారు.

సాగరం పంచాయతీలో డ్రైనేజీ పనులు



పూడికతీత పనులు చేస్తున్న దృశ్యం

మాడుగుల: సాగరం పంచాయతీలో మంగళవారం నుంచి పూడికతీత పనులు జోరుగా సాగుతు న్నాయి. గత టీడీపీ ప్రభుత్వం డ్రైనేజీ వ్యవస్థను అస్తవ్యస్తం చేయడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. ఈ నేపథ్యంతో ప్రస్తుత సర్పంచ్ జయమ్మ సన్యాసినాయుడు చొరవతో కాలువల్లో పూడిక తొలగించడంతోపాటు కొత్త డ్రైనేజీ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో రూ.8 కోట్లతో అభివృద్ధి పనులు



సీసీరోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణేష్, చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి

నర్సీపట్నం: మున్సిపాలిటీలో రూ.8 కోట్లతో అభివృ ద్ధి పనులు చేస్తున్నామని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. పెదబొడ్డేపల్లి 13వ వార్డులో రూ.14 లక్షలతో నిర్మించిన మున్సిపల్ కార్యాలయా నికి వెళ్లే సీసీరోడ్డును మంగళవారం ఆయన ప్రారం భించారు. సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేస్తు న్నామన్నారు. దశల వారీగా అన్ని వార్డులను అభి వృద్ధి చేస్తానన్నారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారు లను ఆదేశించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ తమరాన అప్పల నాయుడు, కౌన్సిలర్ బోడపాటి సుబ్బలక్ష్మి, కోఆ ప్షన్ సభ్యురాలు షేక్ రోజా, పార్టీ పట్టణాధ్యక్షుడు ఏకా శివ, పార్టీ నాయకులు తమరాన శ్రీనువాస రావు, చీటిల రాము పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కవి సమ్మేళనం



సమ్మేళనానికి హాజరైన కవులు

అనకాపల్లిటౌన్ : స్థానిక శాఖా గ్రంథాలయంలో మంగళవారం సాహితీ మిత్రుల సంస్థ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం జరిగింది. ఆంగ్ల సంవత్సరం, సం క్రాంతిని ఆహ్వానిస్తూ పలువురు కవులు తమ కవితలు వినిపించారు. రచయిత జి.రంగబాబు కవితలను సమీక్షించారు. అంతకుముందు గ్రంథా లయ అధికారి కె.శ్రీనివాస్ కవులను అభినందిం చారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు యిమ్మిడి శెట్టి చక్రపాణి, కవులు మాధవీసనారా, శిష్టా తమ్మిరాజు, జీఎల్ఎన్ శాస్త్రి, గంపా శ్రీదేవి, కోరాడ అప్పలరాజు, ఆర్‌వీఎల్ గాయత్రి, డీఎల్ నారా యణ పాల్గొన్నారు.

గ్రామసభలో గుర్తించిన పనులకే ప్రాధాన్యం



సూచనలు చేస్తున్న ఎంపీడీవో లోకుల యాదగిరీశ్వరరావు

నాతవరం: గ్రామసభలో తీర్మానించిన పనులకే వచ్చే ఏడాది ఉపాధి హామీ పథకంలో చేస్తామని ఎంపీడీవో లోకుల యాదగిరీశ్వరరావు తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఆయన వచ్చే ఏడాది లేబర్ బడ్జె ట్‌పై సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు అనుసరించి వచ్చే ఏడాది బడ్జెట్ తయారు చేయాలన్నారు. ప్రధానంగా గ్రామసభలో చర్చించిన పనులకే ప్రాధాన్యమివ్వాల న్నారు. ఈ ఏడాది లేబర్ బడ్జెట్ విషయంలో నిర్లక్ష్యం చేస్తే వచ్చే ఏడాది కూలీ పని కల్పించడంతోపాటు అభి వృద్ధి పనులకు అవరోధం ఏర్పడుతుందన్నారు. ఉపాధి ఏపీవో చిన్నారావు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన సీడీపీవో



మునగపాకలో అంగన్‌వాడీ కేంద్రంలో వివరాలు తెలుసుకుంటున్న సీడీపీవో శ్రీలత

మునగపాక : అంగన్‌వాడీ సేవలను సక్రమంగా అం దించాలని సీడీపీవో శ్రీలత కోరారు. మంగళవారం ఆమె మునగపాకలోని పూర్వపు హాస్టల్‌లో నిర్వహి స్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కేం ద్రం ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకు న్నారు. అలాగే ఎంతమంది పిల్లలు కేంద్రానికి వస్తున్నారు. అలాగే బాలింతలు, గర్భిణుల సం ఖ్యకు సంబంధించిన రిజిస్టర్‌ను ఆమె పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రానికి వచ్చే వారికి మెరుగైన సేవలందిం చాలన్నారు. మెనూ ప్రకారం ఆహారం అందించాల న్నారు. ఆమె వెంట అంగన్‌వాడీ టీచర్ హేమలత పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు జీతాల మంజూరు



చెక్కు అందజేస్తున్న సర్పంచ్ కళావతి

మాడుగుల: రానున్న సంక్రాంతి పండగలో ఆర్థిక ఇబ్బందులు పడకుండా పట్టణంలో పని చేస్తున్న 25 మంది పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలల వేతనాలు మంజూరయ్యాయి. ఈ మేరకు సర్పంచ్ కళావతి మంగళవారం వారికి రూ.9 లక్షల చెక్కు అందజేశారు. పూర్తిస్థాయిలో జీతాలు అందజేసిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు పారి శుధ్య కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పం చ్ శ్రీనాథు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి చీపురపల్లి నాయుడు పాల్గొన్నారు.

గిరిజనులకు దుస్తుల పంపిణీ



సుందరకోటలో దుస్తులు పంపిణీ చేస్తున్న మనోహరరాజు

నాతవరం: సరుగుడు సుందర కోట పంచాయతీలోని 16 గిరి జన గ్రామాల్లో 1,200 మందికి మంగళవారం డీడీఎస్ మనో హరరాజు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ఈ ప్రాంతంలో గిరిజనులకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ల వెల్ఫేర్ సొసైటీ కార్య దర్శి సాల్మాన్‌రాజు సౌజన్యంతో రానున్న రోజుల్లో అనకాపల్లి, తూర్పుగోదావరి జిల్లాల్లోని గిరిజన ప్రాంతాల్లో పలు కార్యక్రమాలు చేసేందుకు ప్రణా ళిక సిద్ధం చేశామ న్నారు. సర్పంచ్ కొం డపల్లి చింతల్లి, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్య క్షుడు కొండపల్లి రాజులు, నాతవరం పాస్టర్ కె. జీవన్ తిమోతి, గ్రామపెద్దలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

సంపద కేంద్రాల ద్వారా ఆదాయం రాబట్టాలి



మునగపాక సంపదతయారీ కేంద్రాన్ని సందర్శిస్తున్న నాగలక్ష్మి

మునగపాక : సంపదతయారీ కేంద్రాల ద్వారా పం చాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుం దని సంపద తయారీ కేంద్ర నిర్వహణ కో–ఆర్డినే టర్ నాగలక్ష్మి అన్నారు. మునగపాకలోని సంపద తయారీ కేంద్రాన్ని ఆమె మంగళవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సం పద తయారీ కేంద్రాల నిర్వహణ పై దృష్టి సారిం చాలన్నారు. పాలకులు, అధికారులు కేంద్రం ద్వారా ఆదాయం వచ్చేలా పాటుపడాలన్నారు. మునగపాక సంపద తయారీ కేంద్రం ద్వారా ఎం తమేర ఆదాయం సమకూరిందనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో మునగపాక సంపద తయారీ కేంద్రం వద్ద జిల్లాకు సంబంధించి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఆహ్లాదకర వాతా వరణంలో నిర్వహిస్తున్న సంపద తయారీ కేంద్రం పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేస్తూ సర్పంచ్ దిమ్మల అప్పారావు కృషిని అభినందించారు. ఆమె వెంట ఈవోఆర్డీ ఈశ్వరరావు, సచివాలయ కార్యదర్శి శివ పాల్గొన్నారు.

కూడారై ఉత్సవం నేడు

కశింకోట : కశింకోటలోని దేవదాయ శాఖకు చెందిన రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం కూడారై ఉత్సవాన్ని నిర్వహించడానికి సన్నాహాలు చేశారు. ధనుర్మాసోత్సవాల్లో భాగంగా 27వ రోజున కూడారై పాశురం పఠించి, ఈ ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయి తీ. గోదాదేవిని వివాహం చేసుకోవడానికి రంగనాథుడు అంగీకారం తెలిపిన రోజుగా కూడారై ఉత్సవాన్ని జరపనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, విష్ణు సహస్రనామార్చన నిర్వహిస్తారు. బెల్లం, పంచదా రలతో వేర్వేరుగా రెండు పెద్ద పాత్రల్లో పాయసం తయారు చేసి, సంప్ర దాయ పూజలు చేసి ప్రజలకు ప్రసాదంగా పంపిణీ చేస్తారు. కూడారై ఉత్సవా నికి అవసరమైన ఏర్పాట్లు చేశామని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త రేజేటి శ్రీరా మాచార్యులు, అర్చకుడు రేజేటి సీతారామాచార్యులు తెలిపారు.

అలాగే స్థానిక ధ్యాన మందిరంలో కూడా కూడారై ఉత్సవాన్ని నిర్వహిం చనున్నట్లు అర్చకుడు రేజేటి రామచరణాచార్యులు తెలిపారు. ఈ సందర్భం గా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాద వితరణ చేస్తామన్నారు.

14 నుంచి క్రికెట్ పోటీలు



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కోరిబిల్లి పరి

అనకాపల్లిటౌన్ : స్థానిక ఎన్టీఆర్ క్రీడా మైదానంలో ఈ నెల 14, 15, 16 తేదీల్లో క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్టు సర్వేజన వేదిక వ్యవస్థాపకుడు కోరిబిల్లి పరి అన్నారు. మంగళవారం మైదానంలో కప్ కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వేదిక సభ్యులు పాల్గొన్నారు.